ముగ్గురు నిందితుల రిమాండ్

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ యోగేశ్‌గౌతమ్

నారాయణపేట, జూన్ 25 : జల్సాలకు అలవాటుపడి సులభంగా డబ్బు సంపాదించాలన్న ఉద్దేశ్యంతో దొంగతనాలు చేస్తున్న ముగ్గురు నిందితులను పట్టుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ యోగేశ్ గౌతమ్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. మంగళవారం కోస్గి పట్టణంలోని శివాజీ చౌరస్తాలో పోలీసులు తనిఖీలు చేస్తుండగా, ముగ్గురు యువకులు పోలీసులను చూసి పారిపోతుండగా పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించినట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం వార్వాల్ గ్రామానికి చెందిన రామకృష్ణ, శ్రీను, గండీడ్ మండలం సాలనగర్‌కు చెందిన రమేశ్ మద్యం సేవిస్తూ జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తున్నారన్నారు. కోస్గి, మద్దూర్ మండలాల్లో మొత్తం 9దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నారన్నారు. వారినుంచి 4.7 కేజీల వెండి అభరణాలు, రూ.లక్షా 50వేలనగదు, 4 బోరు మోటర్లు, 8 సీలింగ్ ఫ్యాన్లు, 3 వైర్ బెండల్స్, 9 మేకలు, పాటేలు, సీపీయూ, టీవీ, ప్రింటర్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. వాటి విలువ రూ.9లక్షల75వేలు ఉంటుందని తెలిపారు. కేసులో పురోగతి సాధించిన కోస్గి సీఐ సోమనర్సయ్య, ఎస్సై బాల వెంకటరమణ, కానిస్టేబుల్ అంజిలయ్యలను ఎస్పీ అభినందించారు. అనంతరం వారికి రివార్డులు అందజేశారు.

ప్రజలతో మమేకం కావాలి..

గ్రామాల్లో ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకోవాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ సూచించారు. మంగళవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో పోలీసు అధికారులతో నెలవారి నేరసమీక్షా సమావేశంలో మాట్లాడా రు. న్యాయాధికారులతో సమన్వయం చేసుకుంటూ పెండింగ్ కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ లింగయ్య, సీఐలు శివశంకర్, రాంలాల్, చంద్రశేఖర్, రాజేందర్‌రెడ్డి, సోమనర్సయ్య, ఎస్సైలు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సీఈఐఆర్ పోర్టల్ సద్వినియోగం

ప్రజలు సీ ఈఐఆర్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకొ ని తాము పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను తిరిగి పొందవచ్చని ఎస్పీ యోగేశ్ గౌతమ్ తెలిపారు. రెండు నెలల్లో సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు వాటిని కనిపెట్టి మంగళవారం ఎస్పీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 27 సెల్‌ఫోన్లను బాధితులకు అందజేశారన్నారు. సెల్‌ఫోన్ల విలువ రూ.5లక్షల వరకు ఉంటుందన్నారు. సెల్‌ఫోన్ రికవరీకి కృషి చేసిన ఐటీ కోర్ ఎస్సై సునీత, కానిస్టేబుల్ శ్రీ నివాసులను ఎస్పీ అభినందించి రివార్డు అందజేశారు. కార్యక్రమంలో డీఎస్పీ లింగయ్య, సీఐలు, ఎస్సైలు, కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి మట్టిపాత్రలే మేలు

కుండల తయారీ భవనాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 25 : మట్టి కుండలు వాడటం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలని నాబార్డ్ సీజీఎం సుశీల చింతల, డీజీఎం శ్వేత అన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని గాజులపేటలో కుండల తయారీ భవనాన్ని వారు పరిశీలించారు. చేతితో కుం డలు తయారు చేయడం వల్ల చాలా సమయం తీసుకుంటుందని, ఎలక్ట్రికల్ వీల్స్‌తో తయారు చేసేలా నాబార్డు తరపున యంత్రాన్ని మంజూరు చేసినట్లు వివరించారు. అనంతరం కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న మాట్లాడుతూ నాబార్డు సహకారంతో ఎకరాభూమిని లీజ్‌కు తీసుకొని రూ.75లక్షలతో కుండలతయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాబర్డ్ డీడీఎం షణ్ముకచారి, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Kura Parameshwar S/o Kura Sarvottham Reddy, age 40 years, Occ: Business, R/o H.No.21-72/2, Kosgi Vil & Mndl., Narayanpet Dist. **Applicant / Borrower / Prop. Holder** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్థిని తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్థి పై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The residential house bearing H.No.17-55 old, 17-62 New, in ward No.8 (assessment No.1218102131) constructed in plot admeasuring 57.50 Sq.Yrds. Stone roof plinth area 465.75 SFT., situated at Kosgi municipality, Kosgi Village Shivara of Kosgi Mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** 8Ft lane, house of Avula Ananthaiah, **West:** 6.5 - 7.7 Ft lane; houses of K. Ramaiah & G. Bheemaiah,, **North:** 2Ft wide Seri & House of Kura Venkatamma, **South:** 2Ft wide Seri & House of Kura Balraj.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

మక్తల్, జూన్ 25 : ఈనెల 21న మక్తల్ మినీ స్టేడియంలో నియోజకవర్గస్థాయి క్రీడా పాఠశాల ఎంపిక ప్రక్రియలో ఎంపికైన క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసినట్లు ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ క్రీడా పాఠశాల ఎంపిక ప్రక్రియలో భాగంగా నియోజకవర్గస్థాయిలో 9 క్రీడల్లో ప్రతిభ కనబరిచిన 18మంది బాలబాలికలకు క్రీడా దుస్తులను అందించి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

పాఠ్యపుస్తకాలు పంపిణీ

మక్తల్, జూన్ 25 : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందించ డం జరిగిందని హెచ్ఎం చంద్రశేఖర్ మంగళవారం తెలిపారు. పాఠ్యపుస్తకాలు, ఏక రూప దుస్తులు, పోషకాలతో కూడిన మ ధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Molla Babu S/o Moulali, age 37 years, Occ: Business, R/o H.No.5-46/1, Upparpalli Village, Makthal Mandal, Narayanpet Dist., **Applicant / Borrower / Prop. Holder** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్థిని తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్థి పై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential plot No.27 admeasuring 237.50 Sq.Yrds., out of Sy.No.235a, situated at Upparpalli Village shivara of Makthal Mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** 15Ft wide road, **West:** Plot No.10, **North:** 15Ft wide road, **South:** Sy.No.26.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Sherpi Dabba Anjappa S/o Sherpi Lodda Ramappa, age 49 years, Occ: Business, R/o H.No.1-79, Oblapur Village, Maganoor Mandal, Narayanpet Dist., **Applicant / Borrower / Prop. Holder** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్థిని తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్థి పై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential plot No.58 admeasuring 36.66 Sq.Yrds., out of Sy.No.89/a/2/2, 89/a/1/2/1, situated at Bhavani Nagar, Maganoor Village shivara of Maganoor Mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** Raichur to Hyderabad road, **West:** Plot No.66, **North:** Plot No.59, **South:** Plot No.57.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

పలకల పంపిణీ

ఊట్కూర్, జూన్ 25 : మండలంలోని పెద్దజట్రం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శంకర్ మంగళవారం పలకలు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ ఎంలు ధనుంజయ గౌరమ్మ పాల్గొన్నారు.

నవాబ్‌పేట ఎస్సై బదిలీ

నవాబ్‌పేట, జూన్ 25 : నవాబ్‌పేట ఎస్సై అభిషేక్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన ఐదు నెలల్లోనే బదిలీ కావడం చర్చనీయాంశంగా మారింది. జనవరిలో బాధ్యతలు వివాద రహితంగా బాధ్యతలు నిర్వర్తించారనే పేరున్నది. కాగా కొంత మంది నాయకులకు అనుకూలంగా పని చేయనందుకు ఎస్సైని బదిలీ చేయించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎస్సై అభిషేక్‌రెడ్డికి నాగర్‌కర్నూల్‌కు బదిలీ కాగా, ఆయన స్థానంలో నాగర్‌కర్నూల్ నుంచి విక్రమ్ నవాబ్‌పేటకు రానున్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు G. Krishnaveni D/o G.Gopal Yadav, age 34 years, Occ: Business, R/o H.No.4-7-47, Gopalpet, Narayanpet town & Mandal, Narayanpet Dist., **Applicant / Borrower,** (1) G. Krishnaveni D/o G. Gopal Yadav, age 34 years, Occ: Business, R/o H.No.4-7-47, Gopalpet, Narayanpet town & Mandal, Narayanpet Dist. (2) G. Supraja Yadav D/o G. Gopal Yadav, age 24 years, Occ: Business, R/o H.No.4-7-47, Gopalpet, Narayanpet town & Mandal, Narayanpet Dist., **Borrower/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్థిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్థి పై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential plot No.245 admeasuring 266.66 Sq.Yrds., out of Sy.No.37, situated at Gurlapally Village shivara of Singaram GP, Narayanpet Mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** 40Ft wide road, **West:** Plot No.244, **North:** 20Ft wide Road, **South:** Sy.No.485

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Ramesh Kumar S/o Venkataiah Goud, age 30 years, Occ: Pvt. Employee, R/o H.No.1-89, Edvavelli Village, Utkoor Mandal, Narayanpet Dist., **Applicant / Borrower / Prop. Holder** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్థిని తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్థి పై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential plot No.15 admeasuring 133.33 Sq.Yrds., Ward No.5, block No.6, out of Sy.No.486, situated at Pallabuzurgu Village of Narayanpet Mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** Plot No.16, **West:** Plot No.14, **North:** 20Ft wide road, **South:** 15" Plot No.29

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

- **జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**

మూసాపేట, జూన్ 25 : నిబంధనలను, మార్గదర్శకాలను అనుసరించి పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి తాసీల్దార్లకు సూచించారు. మంగళవారం మూసాపేట తాసీల్దార్ కార్యాలయంతో పాటు, ఎంపీడీవో, పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ప్రజాసమ స్యలు, సిబ్బంది సమస్యలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ధరణి పెండింగ్ దరఖాస్తులపై, రిజిస్ట్రేషన్లపై తాసీల్దార్ బ్రహ్మంగౌడ్‌తో ఆరాతీశారు. ప్రభుత్వ నిబంధనలను, మార్గదర్శకాలను అనుసరించి పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. తాసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలతో ఆమె మాట్లాడుతూ వారిసమస్యలపై ఆరాతీశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు. ప్రజాపాలన సేవా కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కృష్ణయ్యతో మాట్లాడుతూ గృహజ్యోతి దరఖాస్తులపై, ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ దరఖాస్తుల సవరణపై ఆరాతీశారు. అక్కడే ఉండి ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయం నూతనభవన నిర్మాణానికి ప్రతిపాదన పంపాలని చెప్పడంతో అక్కడేఉన్న స్థానిక నాయకుడు శెట్టిశేఖర్ రెండుఎకరాల స్థలం సిద్ధంగా ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అందుకు అమె సానుకూలంగా స్పందిస్తూ నిర్మాణాలను ప్రతిపాదన పంపాలని స్థానిక అధికారులను అదేశించారు. కలెక్టర్ వెంట ఎంతఎవో రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీవో సరోజ తదితరులు ఉన్నారు.

మూసాపేట ఎంపీడీవో కార్యాలయంలో ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న కలెక్టర్

మహిళా సంఘాలను అభివృద్ధి చేయాలి

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 25 : మహిళా స్వయం సహాయక సంఘాలను ఆదాయపరంగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయంలో మండల మహిళా సమైఖ్య అధ్యక్షులు, డీపీఎం, సీసీలకు మహిళా శక్తి ఈ సీ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. సమావేశంలోఅదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, డీఆర్‌డీవో నర్సింహులు, అదనపు పీడీ భోజప్ప, జిల్లా మ హిళా సమఖ్య అధ్యక్షురాలు రజిని కార్యాలయ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలి

మద్దూర్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

- **కలెక్టర్ సిక్తా పట్నాయక్**
- **మద్దూరు మండలంలో పర్యటన**
- **పాఠశాలలు, ప్రభుత్వ దవాఖానల తనిఖీ**

మద్దూర్ (కొత్తపల్లి), జూన్ 25 : ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలని, లేదంటే చర్యలు తప్పవని నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. మంగళవారం మద్దూర్ మండలంలోని ఖాజీపూర్, మద్దూర్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ దవాఖానను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులను పర్యవేక్షించారు. నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, ప్లే గ్రౌండ్‌లో సామగ్రి ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ సర్వేను రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశిలించి చిన్నారులతో ముచ్చటించారు. అంగన్‌వాడీ కేంద్రం శిథిలావస్థలో ఉందని, కేంద్రాన్ని మార్చాలని గ్రామస్తులు కలెక్టర్‌ను కోరారు. అంగన్‌వాడీ కేంద్రంలో వసతుల లేమిపై అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. అలాగే గ్రామంలో పర్యటించి పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో ఎంపీవోపై మండిపడ్డారు. అలాగే మద్దూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. 800 మంది విద్యార్థులు ఉండడంపై కలెక్టర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇంత పెద్ద మొత్తంలో విద్యార్థులు ఉండడం అభినందనీయమని, వారి సంఖ్యకు అనుగుణంగా తగిన వసతులు కల్పించాలని సూచించారు. అనంతరం పీహెచ్‌సీ, సీహెచ్‌సీని పరిశీలించారు. వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండరని, ఏ రోగానికి వైద్యం కోసం వచ్చినా నారాయణపేట దవాఖానకు పంపిస్తారని కలెక్టర్‌కు మెరపెట్టుకున్నారు. ఈ విషయమై కలెక్టర్ సంబంధిత అధికారులపై మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని చెప్పారు.

నేడు విద్యాసంస్థల బంద్

ఊట్కూర్, జూన్ 25 : ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజులను అరికట్టాలని, ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం బంద్ నిర్వహిస్తున్నట్లు సంఘం నాయకులు బాల ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, హరిహర, రాహుల్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు.

గురుకులాల్లో ఖాళీలు భర్తీ చేయాలి

నారాయణపేట టౌన్, జూన్ 25 : రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న మొత్తం 9,210 ఉద్యోగాలను భర్తీ చేయాలని ఉద్యోగాల ధ్రువపత్రాల పరిశీలన పూర్తయిన అభ్యర్థులు నర్సింహ, రాజేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 1:1 ధ్రువపత్రాల పరిశీలనలో కొందరికి రెండు, మూడు, నాలుగు ఉద్యోగాలు వచ్చాయని, వారు ఒక ఉద్యోగంలో మాత్రమే చేరుతారన్నారు. ఈ మాదిరిగా మొత్తం 3000 వరకు ఉద్యోగ ఖాళీలు మిగిలిపోతాయన్నారు. మిగిలిన పోస్టులను బ్యాక్‌లాగ్‌లో పెట్టకుండా తదుపరి మెరిట్ అభ్యర్థులతో భర్తీ చేయాలని కోరారు. సమావేశంలో సురేందర్‌గౌడ్, రాధాకిషన్, శివకుమార్ పాల్గొన్నారు.

కండక్టర్ కూతురికి సన్మానం

పాలమూరు, జూన్ 25 : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా షాద్‌నగర్ డిపోలో పనిచేస్తున్న ఆర్టీసీ కండక్టర్ మహాలింగం కుమార్తె పి.మౌనిక మెడిసిన్ స్పెషలైజ్ పీజీ (ఇనిస్టిట్యూట్ ఆఫ్ నేషనల్ ఇంపార్టెన్స్ సూపర్ స్పెషాలిటీ) ఎంట్రెన్స్ ఆలిండియా లెవల్‌లో 2వ ర్యాంక్ సాధించిన సందర్భంగా మంగళవారం ఆర్ఎం శ్రీదేవి తన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం శ్యామల, లక్ష్మీధర్మ, డిపో మేనేజర్లు ఉషా, సుజాత, శ్రీనివాస్‌రెడ్డి, గంగాధర్ తదితరులు ఉన్నారు.

ప్రతిపేద రైతుకూ రైతుభరోసా

- **ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి**

మూసాపేట(అడ్డాకుల), జూన్ 25 : ప్రతిపేద రైతుకు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుభరోసా పథకం అందుతుందని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సూచించారు. అడ్డాకుల రైతువేదికలో నియోజకవర్గస్థాయిలో రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. అర్హత ఉన్న రైతులందరికీ రుణమాఫీ, రైతుబంధు అందుతుందని చెప్పారు. అదేవిధంగా రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఏడీఏ యశ్వంత్‌రావు, ఏవో శ్రీనివాసులు, వైస్ఎంపీపీ రాచాల రాధిక కార్యకర్తలు పాల్గొన్నారు.

మాగనూర్ రైతువేదికలో వ్యవసాయ అధికారులు, ఖాళీగా ఉన్న కుర్చీలు

రైతులు కరువు..

మిడ్జిల్, జూన్ 25 : మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌కు రైతులు కరువయ్యారు. రైతు భరోసా పథకంపై అభిప్రాయాలను సేకరించేందుకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, మొక్కుబడిగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ ఆంజనేయులు పథకం గురించి రైతుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో వ్యవసాధికారి సిద్దార్థ పాల్గొన్నారు.

రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలి

ధన్వాడ, జూన్ 25 : రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని పలువురు రైతులు అభిప్రాయపడ్డారు. మంగళవారం ధన్వాడ రైతు వేదిక వద్ద ప్రభుత్వం రైతుల అభిప్రాయాల సేకరణ కోసం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు రైతులతో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకుడు, గోటూర్ మాజీ సర్పంచ్ గౌని నాగేశ్వర్‌రెడ్డి మట్లాడుతూ ఆదాయపు పన్ను కట్టే రైతులకు సైతం రైతుభరోసా కల్పించాలన్నారు. చిన్న రైతు, పెద్ద రైతు అనే తేడా లేకుండా అందరికీ వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్ సుధాకర్, ఏవో శివకుమార్, ఏఈవోలు పాల్గొన్నారు.

మాగనూరులో..

మాగనూర్, జూన్ 25 : మండల కేంద్రంలోని రైతువేదికలో రైతుభరోసాపై మంగళవారం రైతుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. 10ఎకరాలు ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా కల్పించాలని రైతులు కోరారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకుడు నగేశ్, మండల వ్యవసాయ అధికారులు సుదర్శన్ గౌడ్, మిథున్ చక్రవర్తి, గణేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కరెంట్‌కు దరఖాస్తుల వెల్లువ

భూత్పూర్, జూన్ 25 : ఉచితకరెంట్ బిల్లుల అమలుకు ప్రభుత్వం గడువును తిరిగి పొడిగించడంతో ప్రజలు ఎంపీడీవో కార్యాలయానికి ప్రజలు దరఖాస్తులతో పెద్దఎత్తున తరలివచ్చారు. మంగళవారం కౌంటర్‌లో ఆధార్‌కార్డుతో దరఖాస్తులు అందజేశారు.

గృహజ్యోతికి దరఖాస్తు చేసుకోవాలి

బాలానగర్, జూన్ 25 : ప్రజాపాలనతలో భాగంగా గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలకు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో శరత్‌చంద్రబాబు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు.

జడ్చర్లలో కౌంటర్ వద్ద లబ్ధిదారులు

దరఖాస్తు సవరణ కేంద్రం వద్ద రద్దీ

జడ్చర్ల టౌన్, జూన్ 25 : ప్రజాపాలన దరఖాస్తుల సవరణ కేంద్రం వద్ద లబ్ధిదారుల రద్దీ ఏర్పడింది. జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో ఐదు కౌంటర్లను ఏర్పాటు చేయగా, లబ్ధిదారులు పెద్ద ఎత్తున వస్తుండడంతో రద్దీగా కనిపించింది. దీంతో పోలీసులు జోక్యం చేసుకొని క్యూలో నిలబెట్టారు.

30 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

పాలమూరు, జూన్ 25 : మహబూబ్‌నగర్ కంచికామకోటి పీఠం వేంకటేశ్వర సేవామండలి పాలమూరుశాఖ 32వ వార్షిక బ్రహ్మోత్సవాలను ఈనెల 30వ తేదీ నుంచి జులై 8వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు చైర్మన్ విజయ్‌కుమార్, అధ్యక్షుడు శ్రీకాంత్‌శర్మ, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్రశర్మ తెలిపారు. కాటన్‌మిల్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నారాయణపేట టౌన్, జూన్ 25 : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని నర్సింగరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆనందనిలయం(ఎస్సీ బాలికల వసతి గృహం)లో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూవో కన్యాకుమారి, హాస్టల్ వార్డెన్ నిర్మల, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పేటలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు నర్సింగరావు

క్యాతన్‌పల్లిలో..

దామరగిద్ద, జూన్ 25 : మండంలోని క్యాతన్‌పల్లిలో సీజనల్ వ్యాధులపై ప్రభుత్వ దవాఖాన ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కల్పించారు. కాలానుగుణంగా వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రాములు, పంచాయతీ కార్యదర్శి సీత, వైద్య ఇబ్బంది పాల్గొన్నారు.

మరికల్‌లో..

మరికల్, జూన్ 25 : సీజన్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలని తాసీల్దార్ సునీత సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్నిశాఖల అధికారులు సమన్వయంతో తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పావని, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల నియంత్రణకు చర్యలు

ఊట్కూర్, జూన్ 25 : వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారి